క్లుప్తంగా

న్యాయమూర్తి రామ్మోహన్‌కు సన్మానం



వినుకొండ(నూజెండ్ల): స్థానిక జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న యు. రామ్మోహన్ పదోన్నతిపై సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ కావడంతో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రామ్మోహన్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

వినుకొండ(నూజెండ్ల) : స్థానిక పురపాలక సంఘం సమావేశం హాల్‌లో మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ దస్తగిరి తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీల నిర్మాణం, మంచినీటి పైపులైన్‌ల ఏర్పాటు తదితర పలు అభివృద్ధి పనులకు సంబంధించిన 28 అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

ఆటో గాయపరిచింది!



నాదెండ్ల: మెట్లపై కూర్చున్న వ్యక్తిపైకి ఆటో దూసుకెళ్ళిన ఘటనలో వ్యక్తికి గాయాలైన సంఘటన గణపవరంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అనిశెట్టి భద్రయ్య వ్యవసాయ పనులు చేసుకుని జీవిస్తుంటాడు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో టీ తాగి పక్కనే ఉన్న మెట్లపై కూర్చున్నాడు. అదే సమయంలో ఆటో అక్కడకు వచ్చి ఆగింది. ఆటో ఇంజన్ ఆపకుండా డ్రైవర్ టీ తాగేందుకు ఆటో దిగాడు. ఒక్కసారిగా ఆటో గేరుపడి ఎదురుగా ఉన్న మెట్లపైకి దూసుకొచ్చింది. మెట్లపై కూర్చున్న భద్రయ్యను ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు అదే ఆటోలో చిలకలూరిపేట ఆసుపత్రికి తరలించారు.

యువకుడిపై దాడి

నరసరావుపేట టౌన్: పాతకక్షల నేపథ్యంలో యువకుడిపై ఇద్దరు యువకులు దాడికి పాల్పడిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ వీరేంద్రబాబు మంగళవారం తెలిపారు. పనసతోటకు చెందిన షేక్ చాంద్‌బాషా పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ వద్ద సోమవారం రాత్రి నిలుచుని ఉండగా అదే ప్రాంతానికి చెందిన కటికాల సాయికృష్ణారెడ్డి, అతని స్నేహితుడు రిజ్వాన్‌లు కలిసి ఇటుక రాయితో దాడికి పాల్పడ్డారు. సంఘటనలో తీవ్రంగా గాయపడటంతో స్థానికులు క్షతగాత్రుడిని ఏరియా వైద్యశాలకు తరలించారు.


కమిషన్ సభ్యుల ఆకస్మిక పర్యటన

రొంపిచర్ల: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి మంగళవారం మండలంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రెండు ప్రైమరీ స్కూళ్లు, నాలుగు అంగన్వాడీ సెంటర్స్ పరిశీలించి లోపాలను గుర్తించారు. రొంపిచర్ల మండలంలోని వీరవట్నంలో మూడు అంగన్వాడీ సెంటర్లు, అన్నవరప్పాడు గ్రామంలోని ఒక అంగన్వాడీ సెంటర్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

బిల్లు తప్పనిసరిగా తీసుకోండి

చిలకలూరిపేట: ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలని పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పిల్లి యజ్ఞనారాయణ చెప్పారు. పట్టణంలోని శారదా జెడ్పీ హైస్కూల్‌లో ఏంజెల్ ప్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నరసరావుపేట మండల విజిలెన్స్ సభ్యుడు షేక్ షాముల్లా, వినియోగదారుల సంఘం సభ్యుడు పిల్లి రమేష్, పల్నాడు జిల్లా సీఆర్‌పీ ఫోరమ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపూడి ప్రసాద్, రవినాయక్ పాల్గొన్నారు.

పుల్లగూర సుధీర్‌కు డాక్టరేట్



చిలకలూరిపేట: పట్టణానికి చెందిన పుల్లగూర సుధీర్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. గుంటూరులోని కళ్లం హరనాథరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సుధీర్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ ఎస్వీఎస్ శ్రీనివాసు పర్యవేక్షణలో డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రోబోస్ట్ డేటా మైనింగ్ అప్రోచెస్ ఫర్ మిషన్ లెర్నింగ్ ఇన్ ఎడ్వర్షియల్ సెట్టింగ్స్ అనే అంశంపై పరిశోధనకు గాను ఆయనకు పీహెచ్‌డీ లభించింది. ఇంటర్మీడియట్ వరకు పట్టణంలో విద్యాభ్యాసం చేసిన ఆయన ఎన్ఈసీ కళాశాల నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ, జెఎన్‌టీయూ కాకినాడలో ఎంటెక్ పూర్తి చేశారు. సుధీర్‌కు పీహెచ్‌డీ లభించటం పట్ల పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

ఎన్ఈసీలో రక్తదాన శిబిరం

నరసరావుపేట రూరల్: ఎన్‌సీసీ డే ఉత్సవాల్లో భాగంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్నల్ సునీల్‌గౌతమ్, డిఎస్పీ కె.వి.మహేష్, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.ఎం.ఎస్.వి. శ్రీనివాస గుప్తాలు చెర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదరికం పోవాలంటే జగనన్నకే పట్టంకట్టాలి

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి
- నవరత్నాల పథకాలు రావాలంటే ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఉండాలని సూచన
- వేర్వేరు ప్రాంతాల్లోనూ ఉత్సాహంగా కార్యక్రమాలు



వార్డు సచివాలయంలో బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



సాతులూరులో బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మస్తాన్‌రావు



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పుస్తకాలు అవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

నరసరావుపేట: రాష్ట్రంలో పేదరికం తగ్గాలన్నా, నవరత్నాల లాంటి సంక్షేమపథకాలు అమలు కావాలన్నా మళ్లీ ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి బాబాపేట ఏడో వార్డు సచివాలయంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు పూలదండలు వేసి బాణాసంచాలు కాల్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, మైనార్టీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌బాష, నియోజకవర్గ గృహసారథుల కన్వీనర్ మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ గేరాధర్మారావు పాల్గొన్నారు.

గత పాలనకు నేటి పాలనకు ఎంతో తేడా

బొల్లాపల్లి: మండలంలోని మూగచింతలపాలెం సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం రాత్రి నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని సచివాలయ పరిధిలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం. అంజమ్మ, కె.జోజీ, కొల్లి బంగారయ్య, బి.గురవయ్య, డి.గోవిందు నాయక్, ఎం.నాసరయ్య, ఎం. రాజయ్య, పి.అవినాష్‌రెడ్డి, ఎస్.మన్నెయ్య, జి. కొండలు, ఎం. బ్రహ్మం, కె.అంజయ్య, బి.శ్రీను, వి. రామారావు, పి.జార్జి, సి. సుబ్బయ్య, వై. ప్రభాకర్, బి. గోవిందయ్య సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, పాల్గొన్నారు.

సంక్షేమంలో సరికొత్త చరిత్రకు ప్రతీక జగన్

యడ్లపాడు: రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ చెప్పారు. మంగళవారం యడ్లపాడు మండలం సొలస గ్రామంలో మాజీ ఎంపీపీ ఎంవీ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యాన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గ్రామ సొసైటీ ఆవరణలో నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు అధ్యక్షతన తొలుత ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి అనంతరం పథకాల్లో అర్హుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు.

జగనన్నకు మరోదఫా పట్టం కట్టాలి

నాదెండ్ల: మంచి పాలన అందించే పాలకుడికి ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోదఫా ప్రజలు ఆశీర్వదించాలని జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. సాతులూరు రెండో గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్, ఎంఈవో ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ బాషా, ఉడతా వెంకటేశ్వరరావు, బిజ్జం వెంకటరావు, గర్నెపూడి నారాయణ, నాయకులు గుర్రం ఉపేంద్ర, చేరెడ్డి వెంకటరెడ్డి, టీజే రత్తయ్య, సింగారెడ్డి కోటిరెడ్డి, మందపాటి బాబు పాల్గొన్నారు.

పెదకంచర్లలో...

వినుకొండ(నూజెండ్ల): ఎంపీపీ జయశ్రీ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వినుకొండ రూరల్ మండలంలోని పెదకంచర్ల గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ అభివృద్ధి గురించి వివరించే వివరాల బోర్డును, బ్రోచర్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే సంక్షేమంలో భాగంగా అమలు చేసిన పథకాలు ప్రతిగడపకు అందాయని, లబ్ధిదారులకు గ్రామాల్లో అతిచేరువలో సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సేవలను ఇంటి వద్దకే తీసుకొచ్చారన్నారు. అటువంటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ గెలవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు చెన్నయ్య, జెడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, సొసైటీ చైర్మన్ అనుమోలు నాసరరెడ్డి, రొడ్డా పుల్లారెడ్డి, నక్కా వెంకటేశ్వర రెడ్డి, ఒంటేరు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ ములకా రామతులసి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: నవరత్నాల హామీలు నూటికి నూరుశాతం నెరవేర్చేది ఒకే ఒక్క నాయకుడు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఇంటింటికీ వెళ్లి చెబుతామని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ అన్నారు.

మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గ్రామసచివాలయంలో ప్రజాప్రతినిధులు అధికారులు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు గ్రామస్తుల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తన్నీరు భారతి, ఎంపీటీసీ సభ్యురాలు మరియమ్మ పాల్గొన్నారు.



బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



పెదకంచర్ల గ్రామసచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



సొలస సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ఎంవీ బాలచంద్రారెడ్డి

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే కావాలి

చిలకలూరిపేట: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రానికి వై.ఎస్.జగనే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు చెప్పారు. పట్టణ పరిధిలోని పసుమర్రు-1, మండలంలోని పోతవరం, మద్దిరాల గ్రామ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమం, అభివృద్ధి బోర్డులను ఆవిష్కరించారు. సమీప ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్-1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్-2 విడదల కమలేంద్ర, జేసీఎస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు, కౌన్సిలర్లు షేక్ మస్తాన్‌వలి, బేరింగ్ మౌలాలి, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే సామాజిక సాధికారత

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- పాత ఉప్పలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): సామాజిక సాధికారత అంటే ఏమిటో ఒక్క వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే చూపించిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. నూజెండ్ల మండలం పాత ఉప్పలపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో 25 మంత్రి పదవులు ఉంటే వాటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 17 మంత్రి పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చేయూత, అమ్మఒడి, రైతు భరోసా, పింఛన్‌లు అందిస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి రూ.100 కోట్లతో నిర్మించేందుకు స్థల పరిశీలన పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. 15 ఎకరాల్లో స్టేడియం నిర్మిస్తున్నట్లు తెలిపారు. నూజెండ్ల వెళ్లే రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జి తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే నిర్మించామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. నూజెండ్ల మండలంలో గుండ్లకమ్మ నదిపై రెండు బ్రిడ్జిలను, ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అగ్రహార భూములకు రీసర్వే నిర్వహించి రైతులకు పూర్తి హక్కులు కల్పించామన్నారు. రైతు కుటుంబంలో పుట్టిన మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రైతులకు, వినుకొండ ప్రజలకు మేలు జరగాలని కోరుకోక పోగా కీడు జరగాలని కోరుకుంటున్నారన్నారు.

టీడీపీ హయాంలో 16 వేల బోగస్ ఓట్లు నమోదు

శావల్యాపురం: టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో 16 వేల నకిలీ ఓట్లు నమోదు చేశారని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఓట్ల తొలగింపులపై మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు టీడీపీ నాయకులు తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారును బెదిరింపులు పాల్పడి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు ఆరోపణలపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు నూతన ఓటర్ల జాబితాలో డబల్ ఎంట్రీలు, మృతి చెందిన వారి బోగస్ ఓట్లు తొలిగింపుపై సమగ్ర ఆధారాలతో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అంగనాన్‌వాడీ కార్యకర్తలను బీఎల్‌వోలుగా నియమించి వారికి బోగస్ ఓట్లు చేర్పుకున్నారన్నారు. ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే ఉండాలని దానికి విరుద్ధంగా గ్రామాల్లో ఓట్లు ఉంటే టీడీపీ నాయకులు ఈవిషయాన్ని రాద్ధాంతం చేయడాన్ని తప్పుబట్టారు. తహసీల్దారును భయందోళనకు గురి చేయటం మంచి విధానం కాదన్నారు.

ఓటు సవరణకు సరైన సమయం ఇదే

- చిలకలూరిపేట ఎన్నికల అధికారి జి.వసంతబాబు
- యడ్లపాడులో ఓటరు సవరణపై బీఎల్‌వోలతో సమీక్ష



సమీక్ష చేస్తున్న వసంతబాబు

యడ్లపాడు: తప్పుల్లేని స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని చిలకలూరిపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి జి వసంతబాబు చెప్పారు. యడ్లపాడు గ్రామ సచివాలయం-1లో మంగళవారం ఎన్నికల సూపర్‌వైజర్లు, బూత్‌లెవల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా మండల పరిధిలోని ఓటర్ల జాబితాల స్వచ్ఛీకరణ ప్రక్రియపై బీఎల్‌వోలతో గ్రామాలవారీగా సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువుకు ముందుగానే ఓటర్ల జాబిత సమగ్రంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారిపాలెంలో గల అగన్‌వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరీ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని కోడిగుడ్లను, ఇతర ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. వీరి వెంట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శశీదేవి పాల్గొన్నారు.

నిత్య అన్నదానం

బొల్లాపల్లి: మండలంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ మంగళవారం నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సీఐ టీపీ నారాయణస్వామి, ఎస్ఐ జి. ఏడుకొండలు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడి తల్లి పోకా అచ్చమ్మలు ప్రారంభించారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

నాదెండ్ల: గణపవరం చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ వారోత్సవాలు నిర్వహించారు. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు క్యాంపు నిర్వహించారు.

రాజ్యాధికారమే పూలేకు నిజమైన నివాళి

మహాత్మాజ్యోతీరావు పూలేకు నివాళులు

నరసరావుపేట: సమాజంలో అధిక భాగమున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు, అగ్రవర్ణ పేదలు ఏకమై ఓటు ద్వారా రాజ్యాధికారం సాధించుకున్నప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలేకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా పల్నాడు రోడ్డులోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, స్వచ్ఛాంధ్ర, ముదిరాజ్, మాదిగ, గిరిజన కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.సుజాతాపాల్, ఇయం.స్వామి, కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు అచ్చి శివకోటి, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి మోహనరావు, సీనియర్ నాయకుడు బోయిన సుబ్బారావు, గోగుల శంకర్, మహబూబ్‌భాష, ఆరుదల సాంబశివరావు, వేముల శివ, మర్రిపూడి రాంబాబు, బీసీ వెంకట్, సుబ్రమణ్యంనాయిూ పాల్గొన్నారు.

నరసరావుపేట: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలేకి 133వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో కులవ్యవస్థ, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం కల్పించిన సంఘసంస్కర్త పూలేనని కొనియాడారు.



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతిగా మహాత్మా జ్యోతిరావు పూలే ఇప్పటికీ పేదల హృదయాల్లో నిలిచి పోయారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, జడ్పీటీసీలు జడ్డా సుబ్బులు రామయ్య, విజయలక్ష్మి రాజా, ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, సానాల పుల్లయ్య, నాయకులు తలారి ఆంజనేయులు, ఆరె శివారెడ్డి, బ్రహ్మారెడ్డి, చీరపురెడ్డి పుల్లారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే

చిలకలూరిపేట: గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతిని పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు విడదల గోపీనాథ్, కొమరవల్లిపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, పార్టీ బీసీ విభాగం పట్టణ అధ్యక్షుడు గుంజి వీరాంజి, జిల్లా కార్యదర్శి రాచమంటి చింతారావు, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి పాల్గొన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చిన మహనీయుడని కొనియాడారు.